# అమూల్యం

(కథలు)

నండూరి సుందరీ నాగమణి



# అమూల్యం

## (కథలు)

నండూరి సుందరీ నాగమణి

జె.వి. పబ్లిషర్స్
హైదరాబాద్

**Amulyam**

(Stories)

By

Nandoori Sundari Nagamani

First Published: August, 2014

© Author

Nandoori Sundari Nagamani
Ph: 98499 89201/98497 42503
nandoorinagamani@gmail.com

Cover Design: Bali

Copies: 500

Rs. 150/-

*Published by:*
**J.V. Publishers**
Hyderabad.
Cell: 80963 10140

*Printed at:*
**Himalaya Graphics**
Chikkadpally, Hyderabad.
Ph: 66100227, 65552357

*for Copies:*
All Major Book Shops

# ఒక్కమాట...!

**అ**నునిత్యమూ సాహితీలోకంలో పయనిస్తూ, అలుపెరుగక... అదే లోకంలో యథేచ్ఛగా సంచరిస్తూ, అణువణువునా సాహితీ చైతన్యాన్ని నింపుకొని, నేను సాగిస్తున్న ఈ సాహితీ ప్రయాణంలో... అక్షరాయుధాన్ని చేబూని సాహిత్యపు లోతులను అవగాహన చేసుకుంటున్నకొద్దీ, సమాజంలో నెలకొని ఉన్న సంక్లిష్ట మానవ సంబంధాలూ, మానవ జీవన వైకల్యాలూ, సమాజ స్థితిగతులూ,, అనేక రకల అసమానతలూ, అమానవీయాలూ... అక్షరాన్నే మార్గనిర్దేశకంగా, ఒక ఆయుధంలా ఎంచుకున్న నాకు నిరంతరం సమాజం పట్ల నా బాధ్యతనూ, కర్తవ్యాన్నీ గుర్తుచేస్తూనే ఉన్నాయి.

అయితే, ఆధునిక, ప్రాచీన తెలుగు సాహిత్యంలో కొత్త దృక్పథాన్ని అలవరచుకొని వినూత్నమైన రచనా సంవిధానంతో, కాంతికిరణాల వంటి చరిత్రలో నిలిచిపోయే రచనలు చేసిన గురజాడవారి సాహిత్యం...

సాంసారిక జీవనంలో అనుభవమయ్యే మాధుర్యాన్నీ, ఆనందాన్నీ సాహిత్యంగా మలచి, నిత్యమూ కష్టాల కడగండ్లతో సహవాసం చేసేవారి హృదయాల్లో పన్నీటిని చిలకరించేలా ఆహ్లాదంగా తమ రచనా వ్యాసంగాన్ని సాగించిన ముని మాణిక్యంవారి సాహితీ పోకడలు...

రాశిలోనే కాక, గుణంలోను, దృక్పథంలోనూ తెలుగు కథాసాహిత్య ప్రపంచంలో దిగ్గజంలాంటి కథకులు శ్రీ కొడవటిగంటి కుటుంబరావుగారి రచనలు...

“రచయిత చదువరులకు కలిగించదలచిన దృష్టి ఏ కావ్యానికైనా ముఖ్యలక్షణం... సంఘానికి అపకారం చేసే రచనలు, వాటి రచనా విశేషం ఎంత గొప్పదైనా, అవి ఎప్పటికీ గొప్ప రచనలు కానేరవు...” అని ఖరాఖండీగా చెప్పిన శ్రీ గోపీచంద్‌గారి రచనలలోని స్ఫూర్తి...

“కథానికా రచన అనేది మళ్ళీ మళ్ళీ చదివించే ఖండకావ్యంలా ఉండాలని” నొక్కి వక్కాణించిన బుచ్చిబాబుగార్ల వంటి ప్రపంచ ప్రసిద్ధ రచయితల రచనల ప్రభావం లేశమాత్రంగానైనా నా రచనలమీద ఉన్నదని గర్వంగా చెప్పగలను.

అయితే ఇటువంటి సాహితీస్రష్టలకు ఏకలవ్య శిష్యురాలినై, నిరంతరం

వారి రచనలను అధ్యయనం చేస్తూ, వాటిని నేటి సమాజ స్థితిగతులకు అన్వయం చేసుకుంటూ, నేను సాగిస్తున్న ఈ సాహితీ ప్రయాణం సాహితీ చరిత్రలో సూది మోపినంత స్థలం నాకు దక్కించినా నేను నా గమ్యం చేరుకున్నట్టే అని భావిస్తాను.

నా ఈ సాహితీ ప్రయాణంలో నన్ను వెన్నంటే ఉంటూ, సాహిత్యం పట్ల నాకున్న అభిరుచిని గుర్తించి, గౌరవించి నన్ను వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్న మా శ్రీవారు శ్రీ నందూరి నాగేశ్వరరావుగారికి, ప్రచురించబడిన నా ప్రతి రచనా చదువుతూ "అయామ్ వెరీ ప్రౌడ్ ఆఫ్ యూ మామ్..." అంటూ మనస్ఫూర్తిగా నన్ను అభినందించే నా ప్రియపుత్రుడు చిరంజీవి నందూరి శ్రీకాంత్‌కి నా ప్రేమపూర్వక ధన్యవాదములు.

అంతకంటే ముందు, ఉగ్గుపాలతోనే అక్షరాలను రంగరించి, నాతో త్రాపించి, నాలోని సాహితేచ్ఛకు బీజం వేసిన మా అమ్మగారు స్వర్గీయ శ్రీమతి యాళ్ళ కమలమ్మగారికి, నాన్నగారు శ్రీ యాళ్ళ సూరన్నగారికి నా తొలి వందనం. అదేవిధంగా నా తోబుట్టువులు నాకు అందిస్తున్న సహకారానికి వారికి నా ప్రత్యేక ధన్యవాదములు. నేను వ్రాసిన కథలను ఎంతో ఆసక్తిగా చదివి అభినందించే నా మిత్రబృందానికి పేరుపేరునా నా ధన్యవాదాలను తెలుపుకుంటున్నాను. నాలోని సృజనాత్మక శక్తిని మేల్కొలిపి, రచనలు చేయటమనే దిశగా నన్ను ప్రేరేపించిన నా ప్రియనేస్తం, ప్రముఖ రచయిత్రి శ్రీమతి వాలి హిరణ్మయీదేవిగారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు.

రచనా వ్యాసంగంలో ఎంత తలమునకలుగా ఉన్నప్పటికీ, వారి అమూల్యమైన సమయాన్ని నాకు కొంత కేటాయించి, అడిగిన వెంటనే సకాలములో వారి 'ముందుమాట'తో నా పుస్తకానికి తరగని వన్నెలద్దిన ప్రఖ్యాత రచయిత్రి, అనువాదాలలో అవార్డుల గ్రహీత శ్రీమతి ఆర్. శాంతసుందరిగారికి నా హృదయపూర్వకమైన కైమోడ్పులు.

సినీ గీతరచయితగా, కథా రచయితగా తనకు క్షణం తీరిక లేకపోయినా నా విజ్ఞప్తి మేరకు ఎంతో అభిమానంతో 'ఒక్క క్షణం' అంటూ నా పుస్తకాన్ని గురించి ముచ్చటించిన ప్రముఖ సాహితీవేత్త, మిత్రులు, నా సోదరతుల్యులు శ్రీ 'భువనచంద్ర'గారికి మరీ మరీ ధన్యవాదములు.

నా కథలను గుదిగుచ్చి ఒక మాలగా పుస్తకరూపంలో చూడాలని

పరితపించి, ప్రోత్సహించిన రచయిత్రి శ్రీమతి కన్నెగంటి అనసూయగారికి నా కృతజ్ఞతలు.

నా కథలను ఆసాంతం చదివి, వాటిలోని భావానికి అనుగుణంగా చక్కని ముఖచిత్రాన్ని తయారుచేసి ఇచ్చి, నా పుస్తకానికి కొత్త సొబగులద్దిన ప్రఖ్యాత చిత్రకారులు శ్రీ 'బాలి'గారికి నా కృతజ్ఞతలు.

అదే విధముగా నా కథలను ప్రచురించి, నాలో ఆత్మవిశ్వాసాన్ని ప్రోదుగొల్పిన ఆయా పత్రికల సంపాదకులకు నా ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదములు.

సంతృప్తికరమైన రీతిలో, నాకు నచ్చే విధముగా, పదిమందీ మెచ్చే విధముగా సకాలంలో పుస్తకాన్ని అచ్చువేసి ఇచ్చిన నా మిత్రురాలు, ప్రముఖ రచయిత్రి, జె.వి. పబ్లిషర్స్ అధినేత శ్రీమతి జ్యోతివలబోజుగారికి నా కృతజ్ఞతాంజలులు.

**– నండూరి సుందరీ నాగమణి**

# విషయసూచిక

| | |
|---|---|
| మనసా ఎటులోర్తునే | 19 |
| ఏనాడు విడిపోని ముడివేసెనో | 26 |
| ఉషస్సు | 41 |
| అమ్మా, నా వేలు పట్టుకో | 48 |
| అపరాజిత | 58 |
| జీవితమే సఫలము | 67 |
| కణ్వ శాకుంతలం | 77 |
| అమూల్యం | 85 |
| ఉడుకునీళ్ళు | 100 |
| గ్రహణం | 111 |
| ఆశాదీపం | 120 |
| జీవిత సహచరి | 130 |
| అమ్మ చెప్పింది | 142 |
| మంచిముత్యం | 153 |
| దుహిత | 169 |

# మనసా, ఎటులోర్తునే...

**"క**రుణా, ఇక నేను బయలుదేరుతానమ్మా... నా మనవరాల్ని నీ చేతుల్లో పెట్టి వెళుతున్నాను. తల్లిదండ్రులు లేని పిల్ల... కాస్త కడుపులో పెట్టుకోమ్మా..." చెమర్చిన కళ్ళు వత్తుకుంటూ లేచారు కృష్ణమూర్తిగారు...

"అయ్యో, మీరింతగా చెప్పాలా మాస్టారూ! మంజీరను నా కన్నకూతురిలా చూసుకుంటాను, మీరు నిశ్చింతగా వెళ్ళిరండి..." అంటూ ఆయనకి పాదాభివందనం చేసింది కరుణ.

"తాతయ్యా..." అంటూ బెంగగా, దీనంగా తన భుజమ్మీద తలవాల్చిన మంజీర కన్నీటిని తుడుస్తూ, "కరుణాంటీ చాలా మంచిదమ్మా... తను చెప్పినట్టు విను... బెంగ పెట్టుకోవద్దు... ఊరికే సెలవులవీ పెట్టి వచ్చేయకు... రెండు నెలలకోసారి నేనో, తమ్ముడో వస్తాము, సరేనా? మరి నేను వెళ్ళిరానా తల్లీ?" అంటూ ఆమెను వదిలి చేయి ఊపి బయటకు నడిచారు కృష్ణమూర్తిగారు. ఆయన వెళ్ళినవైపే దిగులుగా చూస్తూ ఉండిపోయింది మంజీర.

కృష్ణమూర్తిగారి ఏకైక సంతానం సుధీర్, అతని భార్య అయిదు సంవత్సరాల క్రితం విమాన ప్రమాదంలో మరణించగా, వారి సంతానమైన మంజీర, శ్రీనాథ్‌ల బాధ్యత ఆయనమీద, ఆయన భార్య రాజ్యలక్ష్మిగారి మీద పడింది. తనకి వచ్చే పింఛను, ఇంటి అద్దెలు, వ్యవసాయమ్మీద వచ్చే ఆదాయం... వీటితో మనవరాలిని బి.టెక్ వరకూ చదివించారు. శ్రీనాథ్ ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్నాడు. మంజీరకు హైదరాబాదులో ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం రావటంతో హైదరాబాద్‌కి తీసుకువచ్చి, తన శిష్యురాలు, స్నేహితుడి కూతురు అయిన కరుణకు అప్పజెప్పి వెళుతున్నారు కృష్ణమూర్తిగారు.

కరుణ ఒక ప్రభుత్వ రంగ సంస్థలో సెక్షన్ ఆఫీసరుగా పనిచేస్తోంది. సుమారుగా యాభై సంవత్సరాలుంటాయి... ఎప్పుడూ ఎంతో సంతోషంగా,

చలాకీగా ఉండే కరుణ కొన్ని పరిస్థితుల కారణంగా పెళ్ళి చేసుకోకుండా, అవివాహితగా ఉండిపోయింది.

మంజీరకు మొదట్లో కొత్తగా ఉండి, కాస్త బెరుకు ఉన్నా, కరుణ స్వతహాగా స్నేహశీలి కాబట్టి... ఆమె సరదా మాటలతో, కలుపుగోలుతనంతో త్వరగానే కలిసిపోయారిద్దరూ... ఇద్దరూ కలిసి ఇంటిపని, వంటపని చేసుకొనేవారు.

* * *

కరుణకు రోజూ ఉదయమే అయిదున్నరకే లేవటం అలవాటు. లేవగానే కాలకృత్యాలు, స్నానాదులు పూర్తి చేసుకొని, ఓ అరగంటసేపు సంగీత సాధన చేసుకుంటుంది.

ఆ రోజు...

తన కనులు మూసుకొని, మైమరచిపోయి మనసారా పాడుకొంటోంది కరుణ...

'మనసా, ఎటులోర్తునే... నా మనవిని చేకొనవే..
దినకర కులభూషణునీ... దీనుడవై భజన చేసీ...
దినము గడుపుమనిన నీవు, వినవదేల గుణవిహీన!
మనసా, ఎటులోర్తునే... నా మనవిని చేకొనవే...
కలిలో... రాజస, తామస గుణములు కలవారి చెలిమి...
కలసి మెలసి తిరుగుచు మరి కాలము గడపకనే...
సులభముగా కడతేరను... సూచనలను తెలియజేసి...
ఇలను త్యాగరాజు మాట వినవదేల గుణవిహీన!
మనసా, ఎటులోర్తునే... నా మనవిని చేకొనవే...'

పాట పూర్తయి, కనులు తెరచేసరికి ఎదురుగా కూర్చుని ఆ పాటను అరమోడ్పు కనులతో వింటోంది మంజీర. ఆమె కనులు చెమర్చి ఉన్నాయి.

"అబ్బ! ఎంత బాగా పాడారు ఆంటీ! ఈ పాట వింటోంటే నాలో ఏదో తెలియని భావన కలుగుతోంది... ఈ పాటకు అర్థం చెప్పరూ?" అని అడిగింది.

"ఇది వాగ్గేయకారుడు త్యాగరాజు రచించిన కీర్తన మంజీరా... ఆయన తన సంసారాన్ని ఈదలేక, ఇహలోకంలో చాలా కష్టాలు పడ్డాడు... తాను నమ్ముకున్నది ఆ శ్రీరాముడినే కాబట్టి, ఎన్నో కష్టాలు, భవసాగరాలు ఎదురైనా ఆయనే వాటిని కడతేర్చుతాడని మనసుకు చెప్పుకుంటూ, ఓదార్పును పొందే

కీర్తన ఇది... చలించే మనసును మందలిస్తూ, రాముడి అండ ఉండగా మనకేదీ లోపించదనీ, అన్నీ ఆయనే చూసుకుంటాడనీ, చపలత్వానికి లోను కావద్దనీ గట్టిగా చెబుతాడు మనసుకు త్యాగరాజస్వామి. మనస్సును చల్లగా స్పృశించే 'మలయమారుతరాగం'లో స్వరపరచాడు ఈ కీర్తనను ఆయన. ఆరాగచ్ఛాయ, కీర్తన యొక్క భావము నీలో కలిగించిన ఆ భావననే 'ఆర్తి' అంటారమ్మా..." చెప్పటం పూర్తయ్యేసరికి కరుణ కళ్ళు సజలాలయ్యాయి. తనను తాను సంబాళించుకుంటూ, అక్కడే గ్లాసులో ఉన్న నీటిని కొంచెం తాగింది కరుణ.

"ఆంటీ, కీర్తన వింటున్నంతసేపూ... మా అమ్మానాన్నలు గుర్తొచ్చారు... నా ధ్యేయమంతా ఇప్పుడు ఒక్కటే ఆంటీ... మా తమ్ముడిని బాగా చదివించి, మంచి స్థాయిలో నిలబెడతాను. మా తాతయ్య, నానమ్మల కలలు నెరవేరుస్తాను.... ఆంటీ... ఒక విన్నపం. నాకీ కీర్తన నేర్పుతారా?" వేడికోలుగా చూసింది మంజీర.

"తప్పకుండానమ్మా, ఈ కీర్తన మాత్రమే కాదు నాకు వచ్చిన సంగీతమంతా నీకు నేర్పుతానురా... రేపే నీ సరళీస్వరాలు ప్రారంభం..." ఆప్యాయంగా చెప్పింది కరుణ.

* * *

సంవత్సర కాలం గిర్రున తిరిగిపోయింది. కరుణ, మంజీరల సాన్నిహిత్యం బాగా బలపడింది. మంజీర కరుణ దగ్గర చాలా శ్రద్ధగా సంగీతం నేర్చుకుంది. ఉదయమే ఇద్దరూ కలసి సంగీతాభ్యాసం చేసేవారు. కరుణ దగ్గర మంచి గ్రంథాలయం ఉంది. ఎందరో కవుల, రచయితల పుస్తకాలున్నాయి. వాటిని తను చదువుతూ, మంజీరతో కూడా చదివించేది కరుణ. తనకు అలవాటు లేకపోయినా చదవటం అలవాటయ్యాక, కరుణతో పోటీపడి మరీ చదివేది మంజీర. చదివిన పుస్తకాల గురించి గంటలు గంటలు చర్చించుకునేవారు. ఇద్దరూ కలిసి సినిమాలకి వెళ్ళేవారు. పాత సినిమాల డీవీడీలు ప్లే చేసి, వాటిల్లో ఉండే మంచి మంచి పాటలను, ఘంటసాల వంటి విద్వాంసుల మధుర సంగీతాన్ని, సావిత్రి వంటి అభినేత్రుల అద్భుత అభినయాన్ని ఆస్వాదించటం నేర్పింది మంజీరకు కరుణ. వారి స్నేహానికి వయసు తారతమ్యమన్నది ఎటువంటి అడ్డంకి కాలేదు.

ఇంతలో... మంజీర తనతో కలిసి పనిచేసే పవన్‌తో 'ప్రేమ'లో పడింది. ఆ భావన మంజీరలో బలపడిన తరువాత, పదిరోజులు ఎంతో వేగంగా గడిచాయి.... మంజీర దినచర్యలో కూడా మార్పు వచ్చింది. ప్రతిరోజూ,

సాయంకాలాలు ఆఫీసయ్యాక పవన్‌తో పార్టీలు, సినిమాలు, బైక్‌మీద షికార్లు తిరుగుతూ ఇంటికి ఆలస్యంగా రాబటం మొదలుపెట్టింది మంజీర. ఆఫీసులో మీటింగులని, ప్రాజెక్ట్ పనులనీ కరుణకు అబద్ధాలు చెప్పేది. ఉదయమే త్వరగా నిద్ర లేవలేక, 'అలసటగా ఉంది' అంటూ సంగీత సాధనకు నామం పెట్టేయసాగింది.

మొదట్లో ఆమె మాటలు నమ్మి, 'పిల్ల అలిసిపోతోంది...' అని జాలిపడి వదిలేసింది కరుణ. కానీ మంజీర ముఖంలోని మైమరపు, తడబాటు, సెల్‌ఫోన్ చాటింగ్స్ కరుణను సందేహానికి గురిచేశాయి.

ఓ రోజు భోజనం చేస్తుండగా... మంజీర ముఖంలోనికే నిశితంగా చూస్తూ, "మంజీరా, పవన్ ఎవరమ్మా?" అనడిగింది కరుణ. ఒక్కసారిగా ఉలిక్కిపడింది మంజీర. పెద్ద దగ్గుతెర అడ్డం పడి, తింటున్న అన్నం ముద్ద గొంతులో ఇరుక్కుపోయి, పొలమారింది. ఆమె తలమీద చిన్నగా తట్టుతూ, మంచినీళ్ళు తాగించింది కరుణ.

భయంగా తలెత్తి చూసింది మంజీర. కరుణ కనులనిండా కరుణే... ఎంతో దయగా చూస్తూ, తన ప్రశ్నకు జవాబు కోసం ఎదురుచూస్తోంది... "అతను... అతను... నా ఫ్రెండు ఆంటీ..." అంది ఎలాగో...

"ఎలాంటి స్నేహమమ్మా మీది?" లాలనగా అడిగింది కరుణ.

"ఆంటీ, మీరు నాకు అమ్మలాంటివారు... పవన్ నన్ను ప్రేమిస్తున్నాడు ఆంటీ... వి ఆర్ ఇన్ లవ్..." అమాయకంగా చెప్పింది మంజీర.

"మంజీరా..." ఆప్యాయంగా ఆమెను దగ్గరకు తీసుకొని నుదుట ముద్దు పెట్టుకుంది కరుణ.

"నిజంగానా ఆంటీ? మీరేమంటారో అని నేను చాలా భయపడ్డాను తెలుసా?" రెప్పలల్లార్చింది మంజీర. ఆమె కళ్ళలో ఏదో నిశ్చింత.

"పిచ్చిపిల్లా, నేనేమంటానురా? నీకొక మంచి తోడు దొరికితే నాకన్నా ఎవరురా సంతోషించేది?" మంజీర తల నిమిరింది. కరుణ.

* * *

కొన్ని రోజులు గడచిపోయాయి. వసంతం వెళ్ళిపోయి, వర్షఋతువు ప్రవేశించింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Amulyam**

* * *